Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ఆధునిక కవిత్వం – అమ్మ గొప్పతనం

*డాక్టర్ లంకిపల్లె జ్యోతీశ్వరనాయుడు*
*తెలుగు అధ్యాపకులు,*
*విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,*
*వెంకటగిరి, తిరుపతి జిల్లా.*

కుటుంబ జీవితంలో అమ్మది ఆదర్శవంతమైన పాత్ర. ప్రియురాలిగా భర్తకు సేవలందిస్తూ,, ఇల్లాలిగా వంశాభివృద్ధి చేయడంలోనూ, తల్లిగా పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా, విద్యావంతులుగా, పనిమంతులుగా సంపూర్ణమైన మూర్తిమత్వం కలిగిన యోగ్యులుగా తీర్చిదిద్దడంలోనూ ప్రధానభూమికను పోషిస్తుంది. ఏదో కొద్దిమంది ఐశ్వర్యవంతులైన తల్లులు తప్ప జనజీవన స్రవంతిలో తల్లులైన ప్రతిస్త్రీమూర్తి పిల్లలకోసం గనిలో, వనిలో, కార్ఖానాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో సహస్రవిధాలుగా కష్టించి శ్రమించి పిల్లల్ని పెంచుతారు. మహాసౌందర్య భరితమైన విశ్వంలో అమ్మ సంస్కృతి ప్రాణప్రదంగా నిలుస్తుంది. ఇంట్లో వంటింట్లో బయట పనులుచేస్తూ అమ్మ మానవజాతి నిర్మాణంలో, మనదేశప్రగతిలో, సమసమాజ నిర్మాణంలో ఆజన్మాంతం సేవలుచేస్తూ క్రమశిక్షణగల ప్రథమశ్రేణి సైనికురాలిగా ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తుంది. భరతమాత నుదుటిమీద స్వేదబిందువుల్లో తడిసిన రక్తసింధూరంలా అమ్మ భాసిస్తుంది.

పిల్లల్ని అభ్యుదయ మార్గంవైపు నడిపించడానికి అమ్మ ఎన్నో సాహసోపేతమైన సమస్యల్ని ఎదుర్కొంటుంది. అమ్మ శ్రమజీవితంలో ఎన్నో కోణాలు, ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో ఎత్తుపల్లాలు, ఎన్నో పోరాటాలు, ఎన్నో అవమానాలు, ఎన్నో ముళ్ళబాటలు, ఎన్నో పూలదారులు, ఎన్నో నిశిరాత్రులు, ఎన్నో శారదరాత్రులు, ఎన్నో ఆశల జలపాతాలు, ఎన్నో విజయాలలు పిల్లల జీవితాల్ని దిశానిర్దేశం చేయడంలో అమ్మ ఆవవేదన, దీక్ష పట్టుదల మాటలకందనంతటి మహోన్నతమైంది.

ప్రతిమగాడి విజయం వెనుక ఒక ఆడది ఉంటుందంటారు. కాని దానికంటే ముందుగా చెప్పాల్సింది, ప్రతిమనిషి వెనుక తల్లికృషి, శ్రమ, లక్ష్య, రూపకల్పన ఉండడమేకాదు, ఉండి తీరుతుందని ఘంటాపథంగా చెప్పవచ్చు. మానవతామూర్తి మహోన్నతమైన శ్రమజీవన అమ్మను స్తుతిస్తూ స్మరిస్తూ ప్రాచీన, ఆధునిక కవులెందరో అక్షరీకరణ రూపంలో కీర్తించారు.

విప్లవకవుల హృదయాల్లో అమ్మస్థానం చాలా ప్రముఖమైంది. విప్లవకారులు చైతన్యాన్ని రగిలించి ఏకీభావనపొంది కవితారూపంలో వెలువరిస్తారు. తమవారందర్నీ వదిలిపెట్టి అడవుల్లోకి వెళ్ళి ఏక్షణాన్నైనా జీవితం కోల్పోయే ప్రమాదంలో ఉన్న విప్లవకారుడికి ముందుగా గుర్తొచ్చేది అమ్మే. అందుకే విప్లవకవిత్వంలో 'అమ్మ' క్షణక్షణం ఓదార్చే ఒక అనితర సాధ్యమైన శక్తి. ప్రతి అమ్మా ఒక విప్లవకారుని కనాలని కూడా ఎంతోమంది కవులు ప్రబోధించారు. వారిలో శివసాగర్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రథముడిగా దర్శనమిస్తాడు. 'అమ్మా! నన్ను కన్నందుకు' అనే గేయంలో...

"అమ్మా నను కన్నందుకు
విప్లవాభివందనాలు
రాలిపడిన పూవులకై
గాయపడిన పిట్టలకై
ప్రాణమివ్వ నేర్పినావు
అమ్మా నను కన్నందుకు
విప్లవాభివందనాలు
నడిరాతిరి పత్తికాయ
పగిలిన ధ్వని వినిపించినావు
కొండల్లో చెలరేగిన
సుడిగాలిని చూపినావు
ఉరికొయ్యను ధిక్కరించు
సాహసాన్ని తాపినావు
పక్షుల రాగాలనడుమ
గరికపూల పాన్పుమీద
అమ్మా నను కన్నందుకు
విప్లవాభివందనాలు!"

అంటూ శివసాగర్ కేవలం కవిత్వభావనలో మాత్రమే కాకుండా ప్రత్యక్షంగా అనుభవించి రాసినకవి. అమ్మ తన పెంపకంలో తనకిచ్చిన ధైర్యానికి విప్లవాభివందనాలు తెలియజేస్తాడు. ఆర్ద్రత, సౌందర్యం, సాహసాల్ని సమ్మిళితం చేసి రాయడంవల్ల ఈ గేయంలో శివసాగర్ కవితాపటిమ ఏమిటో మనకు అర్థమౌతుంది.

జ్ఞానపీఠ పురస్కార ప్రదాత డా. సి.నారాయణరెడ్డి అమ్మను గూర్చి...

"అమ్మ ఒక వైపు దేవతలంతా ఒకవైపు
సరితూచమంటే ఒరిగేను అమ్మవైపు"

అంటూ అమ్మతో మరెవర్నీ పోల్చడానికి వీల్లేదని మాతృమూర్తి మహోన్నత్యాన్ని నారాయణరెడ్డి ఒక సుప్రసిద్ధమైన గజల్‌లో చెప్పాడు. సృష్టిలో దేవుళ్ళు, దేవతలకంటే తల్లి గొప్పదనే విషయాన్ని వ్యక్తీకరించారు.

కె.శివారెడ్డి 'తల్లీ నీకు నమస్కారం' అనే కవితలో అందరి అమ్మలు పిల్లల్ని కంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కాని తన అమ్మ తనని తనకు నచ్చిన విధంగా కన్నందుకు తన తల్లికి నమస్కారాలు అందిస్తున్నా నంటారు శివారెడ్డి. పీడిత తాడితుల పక్షాన పోరాడిన వీరుల రక్తంలో తడిసిన అడవిభూమిలో మహాస్రవంతిగా కనినందుకని నిర్మల మాతృభక్తితో మాతృవందనం చేయడం ఈ కవితలో కనిపిస్తుంది.

"తల్లీనీకు నమస్కారం నన్ను కన్నందుకు
నన్ను కత్తుల మధ్య పారేసినందుకు
నన్ను శవంగా కననందుకు నదిగా కనినందుకు
అడవిగా ప్రసవించినందుకు
వీరుల రక్తంతో తడిసిన సారవంత
రక్తకారుణ ధరణికేంద్రంగా చేసినందుకు
తల్లీ నన్ను కన్నందుకు"

అంటూ తనని జీవచ్ఛవంలాగా రెండుకాళ్ళ ఏనుగులా కాకుండా ఒక చైతన్య స్రవంతిలాగా పదిమంది బాధల్ని పంచుకొనే నిర్మలమైన మనసుగల మనిషిలాగా మంచిచెడుల విచక్షణా శక్తి సామర్థ్యాల్ని కలిగిన యోగ్యుడిలాగా కన్నందుకు అమ్మను కీర్తించారు.

ఈ దేశంలో ఎందరో పుడుతున్నారు, చస్తున్నారు. పుట్టింది ఎందుకో ఏ ప్రయోజనం కోసం పుట్టామో ఏమిసాధించామో అని తెలుసుకున్న వాళ్ళు కొందరే. అలాంటి సామాన్య మానవునిగా కాకుండా చైతన్యవంతునిగా, విద్యావంతునిగా ముఖ్యంగా దళితులు, పేదలు దగాపడిన వారికి సాయం అందించే సహృదయ సాహసంగల వ్యక్తిగా దుర్మార్గాల్ని ఎదిరించేశక్తిగా రూపొందించిన అమ్మకి వందనాలు అర్పించుకోవడం సముచితంగా కన్పిస్తుంది. ఆచార్య ఎన్.గోపి 'అమ్మరుణం' అనే కవితలో అమ్మరుణం ఎప్పుడూ ఎవ్వరూ తీర్చుకోలేనిది. అందుకే అమ్మరుణాన్ని తీర్చుకోవడాన్ని గూర్చి...

"భ్రష్టుడా
అమ్మరుణం తీరదు
అమ్మకు అమ్మవై పుడితే తప్ప"

అంటూ తల్లిరుణం తీర్చుకోవడం అసంభవం కావడంచేత ఆ రుణం తీర్చలేనిది అనే అంశాల్ని హృదయంపై ముద్రపడే విధంగా చిత్రించారు కవి. అమ్మకు అమ్మగా పుడితే మాత్రమే తీర్చుకోగలడు. అది కుదరని పని కాబట్టి అమ్మకు అమ్మయే సాటి అనే విషయం ప్రతిధ్వనిస్తుంది.

పొట్లపల్లి శ్రీనివాసరావు 'రెండక్షరాల జీవభాష' అనే కవితలో సృష్టిలో ఏ బంధమైన అదృశ్యం కావచ్చుగాని అమ్మబంధం అటువంటిది కాదని చెప్పే సందర్భంలో...

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

"ఆకాశ హర్మ్యాల పునాదిరాళ్ళు శిథిలమవ్వొచ్చు
గుర్తింపుల శిలాఫలకాలు కాలగర్భంలో కలిసిపోవచ్చు
చివరాఖరి ఊపిరిలోనూ ఊసులాడేది జన్మనిచ్చిన జీవనపునాదే
ఎవరెన్ని చెప్పినా ఆత్మీయ అనుబంధం పేగుబంధమే
కసువూడ్చీ ఊడ్చీ కరిగిపోతున్న దేవత
చాకిరి చేసి ముసలి ఒగ్గేపోతున్న పునీత
లేగదూడను నాలుకతో శుభ్రపరుస్తున్న తల్లి ఆవు నిర్మలత్వం
ద్రవించిన హృదయం పాలపొదుగై కురుస్తున్న అమృతవర్షం"

అంటూ అమ్మ అనే పదం నిరంతరం సజీవమైందని కాలక్రమేణా ఎన్ని మార్పులు సంభవించినా ఆ పదం ఎల్లప్పుడు సృష్టిలో ఉన్న ప్రతిమానవుని నోట వెలువడుతూనే ఉంటుంది. అందుకే ఆ పదాన్ని రెండక్షరాల జీవభాష అని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎన్నో వింతలు, వినోదాలు ఉన్నా తల్లిపెంచిన పేగు బంధానికి సాటైంది మరొకటి లేదని వెల్లడించారు. తల్లి తన బిడ్డల పెంపకానికి సర్వశక్తుల్ని ధారపోస్తున్న మహాపుణ్యవతిని చిత్రించారు. అమ్మను అమృతవర్షంతో పోల్చడంవల్ల కవి భావుకతలోని లోతు మనకు వ్యక్తమౌతుంది.

ఎలిశెట్టి శంకర్ "చూపుడు వేలు" కవితలో అమ్మనుగూర్చి...

నా చిన్నప్పటినుండి
నాన్న తిట్టినప్పుడు కొట్టినప్పుడు
మౌనంగా భరించే అమ్మను చూసా!
నాన్న తాగొచ్చి పైసలు గుంజుకుంటే
కుయుమనని కుటుక్కుమనిన అమ్మనుచూసా
రోజూ కూలినాలి చేసి
వాళ్ళిచ్చే మిగిలిన తిండి కొంగుకప్పి తీసుకొచ్చి
మాకు తినిపించిన అమ్మను చూశా
తన చిరుగుల చీరున్న
మాకు రెండంగీలు కుట్టిచ్చి
పుస్తకాలు సంచిచ్చి సాలెకు పంపిన అమ్మను చూశా
అందుకే అమ్మంటే
నాకిప్పటికి బోధించేగురువు
నాకిప్పటికీ దారిచూపే చూపుడువేలు"

అంటూ తల్లి తన బిడ్డల్ని పుట్టినప్పటినుండి ఎంత ప్రేమగా చూస్తుందో, మొగుడు ఎన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఇబ్బందులకు గురిచేసినా ఏవిధంగా సహిస్తుందో, తాను సరిపడని తిండి తిని బిడ్డలకోసం దాచి ఉంచడంలోనూ అమ్మ త్యాగాన్ని కవి చాలా ఆర్ద్రంగా చిత్రించారు. తనకు కట్టుకోవడానికి సరైన వస్త్రాలు లేకపోయినా తమపిల్లలకు దుస్తులు, పుస్తకాలకు లోటురానివ్వని సందర్భాలు ఈ కవితలో కన్పిస్తాయి. ఒకపేదతల్లి ఆవేదన, ఆత్మీయత, అనురాగం, అచ్చమైన గ్రామీణ సంస్కృతిలాంటి అనేక కోణాలు ఇందులో దాగి ఉన్నాయి. అందుకే అమ్మంటే నిత్యం బోధించే గురువని, దిశానిర్దేశం చేసే చూపుడువేలు ప్రశంసించారు.

పేదల కుటుంబాల్లో అనుక్షణం బాధలుపడే అమ్మను చూచి ఏమిచేయలేక సామాజిక పరిస్థితులపై ఆగ్రహాన్ని పెంచుకునేవారు ఎందరో ఉంటారు. అటువంటి వారిలో దళిత ధిక్కారస్వరాన్ని దిక్కులు పిక్కటిల్లేలా విన్నవించిన మద్దూరి నగేష్‌బాబు దర్శనమిస్తాడు. “అలగాతల్లి” అనే కవితలో కవి ఎంతో తీవ్రంగా తన నిరుపేదకూలి తల్లిపై గల ప్రేమనీ, ఆమె కష్టాలకు కారణమైన సామాజిక పరిస్థితుల్ని ఆక్రోశంతో ఆవిష్కరిస్తారు.

“అందరి తల్లులు ఆదమరిచి సుఖనిద్రలు పోతున్నప్పుడు
నా కూలితల్లి పంటకుప్పల మధ్య పరాభవమైపోయింది
ఉన్నతల్లులంతా ఉత్తమమాతల పురస్కారాలందుకుంటున్నపుడు
అందరితల్లులు అపరనాయకురాళ్లయి ఏలికలు చేస్తున్నప్పుడు
నా అలగాతల్లి ప్రభుత్వాఫీసులముందు ధర్నాలు చేస్తూవుంది
ఎవరికైనా అమ్మంటే పాలు పడుతూనో జోలపాడుతూనో గుర్తొస్తే
నాకు మా అమ్మ కలుపుతీస్తునో తట్టలు మోస్తునో గుర్తొస్తుందండీ
కోడి కూసింది మొదలు రాత్రికి నాన్న తట్టిందాకా
తనసలు ఒక ఆడదాన్నన్న సంగతే గుర్తుకురాని నా మొరటుతల్లి”

అంటూ దళితమాత శ్రమను దోచుకునే తీరును కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. దళిత కవిత్వంలో శ్రమను ఆవేదనతో జ్ఞాపకం చేసుకోవడం ఒక ముఖ్యమైన భాగం. సమాజంలో మిగిలిన వారి తల్లులకు, దళిత తల్లులకు ఉండే భేదసాదృశ్యాల్ని ఈ కవితలో చూపించారు నగేష్‌బాబు.

దళితకవిత్వంలో అమ్మ చిత్రణలో ‘వాస్తవికత’కు ప్రాధాన్యం ఉంది. అది సామాజికతలో భాగమే. జి.సుబ్బారావు రైతుకూలీగా తనను పోషించిన అమ్మనుగూర్చి ‘బియ్యపుగింజ’ అనే కవితలో...

“భుజాన కొడవలితో చూసినప్పుడల్లా
బిడ్డబొడ్డున ఉత్తరిస్తున్న మంత్రసానిలా కనిపించేది అమ్మ
రేగిన జుట్టులో వరి వెన్నుల్తో కనిపిస్తే
వరికుప్పల్ని వీపుపై మోస్తున్న పంటకళ్ళంలా అనిపించేది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

నూర్పిడి పన్లోంచి ఇంటికొచ్చిన అమ్మ నూగు కంపుకొట్టేదికాదు
శ్రమజీవన పరిమళాల్ని వెదజల్లే పూలతోటే అనిపించేది
నాకు నన్నయపదాలు అన్నమయ్యపదాలు తెలియవు
మా అమ్మపాడే బతుకుపాటలు తప్ప
ఊడు పూడుస్తూ మా అమ్మ
తుమ్మెదా పాటెత్తుకుంటే గోదావరి పోటెత్తినట్టుండేది
చేనంతా ఉత్సాహం సుళ్ళుతిరిగేది
కోతవేళ 'రావణాసెందనాలో' అందుకుంటే
వరిచేను క్షణాల్లో పనలుపనలుగా నేలవాలేది"

అంటూ శిల్పిశిల్పాన్ని చెక్కినట్టు దళితతల్లి రూపచిత్రణ చిత్రించారు. దళితతల్లిపడే శ్రమంతా ఈ కవితలో దర్శనమిస్తుంది. అచ్చమైన పల్లీయ సంస్కృతి స్ఫురణకు వచ్చేటట్లు పేర్కొన్నారు కవి. తనకు సాహిత్య బాణీలకంటే అమ్మరైతు పనిలో పాడే పాటలు గొప్పవని చెప్పడంలో ఈ కవి భావనాపటిమ మనకు అర్థమౌతుంది. ఈ కవిత చివరలో తనలో నిరంతర చైతన్యమూర్తిగా తననెప్పుడూ పోసించే శక్తిగా తల్లే తనకు బియ్యపుగింజగా కన్పిస్తుందంటాడు కవి.

"అమ్మ ఒక జ్ఞాపకమే కాదు
అనంతానంత అనుభవం
రోజు నానోట్లోకెళ్ళే
ప్రతి అన్నపు మెతుకులోను
అమ్మే బియ్యపుగింజ"

అంటూ తాను తినే ప్రతి అన్నం మెతుకు అమ్మేనని స్మరించడం గొప్పపోలిక. అమ్మను బియ్యపుగింజతో పోల్చడం బలమైన భావవ్యక్తీకరణ.

సమకాలీనంగా పెరిగిపోతున్న విషసంస్కృతి ప్రభావం అమ్మతనం మీద కూడా పడుతుంది. పాశ్చాత్య ప్రభావాన్ని యథావిధిగా స్వీకరించే అమితోత్సాహం చేత పెరిగిపోతున్న భోగలాలస, స్త్రీలలోకి కూడా ప్రసరింపచేస్తున్న దుర్వ్యసనాలు ప్రచార ప్రసార సాధనాలచేత ప్రభావితులై వివాహానికి ముందే పెరుగుతున్న లైంగిక సంబంధాలు అక్రమ సంబంధాలవల్ల చెత్తకుప్పల్లో, తొట్టెల్లో వదిలివేయబడుతున్న పసిపిల్లల పరిస్థితులు, రోజురోజుకు పెరిగిపోతున్న విడాకులు మొదలైనవి ఎన్నో ఆదర్శమాతృత్వానికి అపఖ్యాతిని అంటగడుతున్నాయి.

ఇలాంటి అపవాదాలు కొన్ని ఉన్నప్పటికీ మాతృత్వంలో ఔన్నత్యాన్ని అమ్మతనంలోని త్యాగశీలతను ప్రస్తుతిస్తూ దాదాపు అన్ని ప్రక్రియల్లో సాహితీ సృష్టి జరిగింది. అయితే కవిత్వంలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వ్యక్తమైన అమ్మ ప్రశంస అత్యంత మనోహరమైందిగా దర్శనమిస్తుంది.

## ఆధార గ్రంథాలు


1. డా॥సి.నారాయణ రెడ్డి, ‘తెలుగు కవిత్వంలో మాతృభావన’ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2005.
2. డా. ఎన్.గోపి, “ఆధునిక తెలుగు కవిత్వం – మానవ సంబంధాలు”, నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2010.
3. డా. పి.శ్రీలత “తెలుగు కవిత్వంలో మాతృస్వరూపం”.